

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

epaper : https://varthaprabha.com

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™

College for Practical Exposure

MEC / CEC
B.Com / BBA

Coming soon @ Ameerpet
Beside Sarathi Studios



CA. China Masthan T

www corporatecommerce.in

94188 66666



సంపుటి : 24 | సంచిక : 20 | ది. 16-3-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం

- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, పరదాలు కట్టుకుని తిరిగారు
- సుస్థిరమైన ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుంది
- కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం
- తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి








**తణుకు, మార్చి 15 (వార్తాప్రభ) :** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.

**ఇది ప్రజా ప్రభుత్వం :** 1978, మార్చి 15వ తేదీ ... 45 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టాను. ఈ రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజల్లో తిరిగారా ? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి రూ. 10 కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు , వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారు. రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యా రు. రికార్డులు తారు మారు చేశారు. ప్రైవేటు భూములు 22 ఏ కింద పెట్టేశారు. తప్పులు చేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు. స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. రైతు భరోసా కింద రూ. 20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85 శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను చేసిన పనుల వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లూ అభివృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షిణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచింది.

**స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి..**

గత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మున్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారుచేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెను భూతం. ప్రకృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి





**అమరావతి,మార్చి 15 (వార్తాప్రభ) :** అమరావతిలోని వెంకట పాలెం శ్రీ వేంకటేశ్వరస్వామివారిని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు కలిసి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్‌కు ఎస్.అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి ఛైర్మన్, బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ధ్వజస్తంభం, గరుడ ఆళ్వార్ వద్ద నమస్కరించి, శ్రీవారి సన్నిధికి చేరారు. స్వామివారి దర్శనం అనంతరం సన్నిధిలో అర్చన, హారతి, తీర్థాలు అందించారు. ఈ సందర్భంగా మహా మండపంలో రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రిలకు టిటిడి ఛైర్మన్, టిటిడి ఈవో , టిటిడి అదనపు ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ చిన్న జీయర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పనబాక లక్ష్మీ, నన్నూరి నర్సిరెడ్డి, నన్నపనేని సదాశివరావు, ఎం.శాంతారాం, తమ్మిశెట్టి జానకి దేవి, సుచిత్ర ఎల్లా, శ్రీ ఎస్ నరేష్ కుమార్, శ్రీ జీ.భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పని చేశాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మార్చి 15 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన మాట మేరకు ప్రతి రైతుకు రుణమాఫీ చేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ అసెంబ్లీ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మట్లాడుతూ రుణ మాఫీ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఏ జిల్లాలో ఎంత రుణమాఫీ చేశామో లెక్కలతో సహా ఇస్తామని ఛాలెంజ్ విసిరారు. ఎవరెవరికి రుణమాఫీ అయిందో..ఆయా గ్రామ పంచాయతీల వద్ద జాబితాను ప్రదర్శించామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన కేవలం 3 నెలల్లోనే రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని తెలిపారు. తాము అమలు చేస్తున్న ప్రతి పథకానికి సంబంధించి లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ముఖ్యగా గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట్‌లకు బీఆర్ఎస్ కంటే ఎక్కువ మేలు చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద రూ.కోట్లు చెల్లిస్తున్నామని అన్నారు. ఇక్క సిద్దిపేట లోనే ఆ పథకం కింద రూ.20.37 కోట్లు, సిరిసిల్లకు రూ.25 కోట్లు చెల్లించామని స్టేట్‌మెంట్లను చూపారు.

# శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

- కేసీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్
- ముఖ్యమంత్రి ప్రసంగం వినకుండా శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్
- కేసీఆర్ చావును కోరుకునేలా సీఎం మాట్లాడినందుకు ప్రసంగాన్ని బాయ్ కాట్ చేశాం
- మంత్రి ఉత్తమ్‌ది ద్రోహ చరిత్ర...చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ దంపతులు భోజనం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

**హైదరాబాద్,మార్చి 15 (వార్తాప్రభ) :** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం వినకుండా శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వినబోమని అన్నారు. కేసీఆర్ చావును కోరుకునేలా రేవంత్ రెడ్డి మాట్లాడినందుకు ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సభాపతి అవకాశం ఇచ్చి ఉంటే క్షమాపణ డిమాండ్ చేసే వాళ్లమన్న ఆయన పదేళ్ల పాటు సీఎం, ప్రస్తుత ప్రతిపక్ష నేత చావును కోరుకోవడం ముఖ్యమంత్రికి తగదని అన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీఆర్ఎస్ నేతలు ఆక్షేపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. తెలంగాణ ప్రాజెక్టులు కట్టలేదు కావునే 299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని, ప్రాజెక్టులు కట్టని కాంగ్రెస్‌దే ఈ పాపం అని మండిపడ్డారు. రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లి ఈ ఏడాదికి కూడా ఎందుకు అంగీకరించారని హరీశ్ రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, పులిచింతలపై తాము మంత్రి పదవులకు రాజీనామా చేశామని, ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని మండిపడ్డారు.

# ఆరేళ్లుగా పోరాడుతున్నా.. వివేకా కుమార్తె కన్నీరు




**కడప, మార్చి 15 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి నివాళులర్పించారు. పులివెందుల్లోని సమాధుల తోటలో తండ్రి సమాధికి పూలమాల వేసి సునీత, కుటుంబసభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ...మా తండ్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరు సంవత్సరాలు అయ్యిందన్నారు. న్యాయం కోసం ఆరు సంవత్స రాలుగా పోరాడుతున్నట్లు తెలిపారు. హత్య కేసులో ఒక్కరు తప్ప మిగిలిన అందరూ బయట యధేచ్ఛగా తిరుగుతున్నారని మండిపడ్డారు. విచారణ జరగట్లేదు ట్రైల్స్ నడవట్లేదు. న్యాయం జరుగుతుందా..? అని ప్రశ్నించారు. హత్య గురించి ఎంత పోరాడినా న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితుల కంటే తమకు , తమ కుటుంబానికే ఎక్కువ శిక్ష పడుతున్నట్లు అనిపిస్తోందన్నారు. సీబీఐ వారు మళ్ళీ విచారణ ప్రారంభించాలని భావిస్తున్నానన్నారు. సాక్షులను, నిందితులను కాపాడే బాధ్యత స్టేట్ గవర్నమెంట్ తీసుకోవాలని కోరారు. సాక్షులపై ఒత్తిడి తీసుకొని వస్తున్నారన్నారు. సాక్షుల మరణాలపై కూడా తమకు అనుమానం ఉందన్నారు. న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటానని వైఎస్ సునీత రెడ్డి స్పష్టం చేశారు. వివేకా వర్ధంతి కార్యక్రమంలో వైఎస్ సునీతతో పాటు అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ ప్రకాష్ రెడ్డి, ఇతర కుటుంబసభ్యులు పాల్గొని.. వివేకాకు నివాళులర్పించారు.

**ఇదీ జరిగింది...** కాగా.. 2019 మార్చి 15న తెల్లవారుజామున పులివెందులలోని నివాసంలో వైఎస్ వివేక దారుణ హత్యకు గురయ్యాడు. అయితే దీన్ని మొదట గుండెపోటు అని రక్తపు వాంతులంటూ తెగ ప్రచారం చేశారు. సొంత బాబాయి హత్యను కూడా జగన్ తన ఎన్నికల ప్రచారానికి వాడుకున్నారు. అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీపై అంబాడాలు వేశారు. సీబీఐ విచారణ అంటూ హడావుడి చేశారు జగన్. కానీ జగన్ సీఎం అయ్యాక మాత్రం వివేక హత్య కేసు విషయాన్ని పట్టించుకోలేదు. దీంతో అనుమానం వచ్చిన వివేక కుమార్తె సునీత.. సీబీఐ విచారణ కోరగా.. అందుకు హైకోర్టు కూడా అంగీకారం తెలిపింది. అప్పటి నుంచి సీబీఐ విచారణ జరుగుతోంది. ఆ తరువాత వివేక హత్యకు సంబంధించి ఒక్కో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. వివేకాది గుండెపోటు కాదని హత్యని నిర్ధారించారు. అంతే కాకుండా ఈ కేసు ఇప్పటికే కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డితో పాటు వైసీపీ కీలక నేత దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, వివేకా మాజీ డ్రైవర్ దస్తగిరి, ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి.. మొత్తం ఎనిమిది మందిపై సీబీఐ చార్జిషీట్ నమోదు చేసింది. అయితే దస్తగిరి మాత్రం అప్రూవర్‌గా మారిపోయారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం, వేల్పూరు

## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. /2025 — తేది. 10.03.2025.

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామ పంచాయతీ నందు 2025-2026 వ సంవత్సరం అనగా ది. 01-04-2025 to 31-03-2026 వరకు ఈ దిగువన తెలిపిన కాంట్రాక్ట్ లేబర్ల పోస్ట్ ల యందు పని చేయుటకు ఈ దిగువన తెలపిన సంతకం దారునిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ టెండర్లను ది 17-03-2025 న మధ్యాన్నం 03:00 గం. వరకు టెండర్లు స్వీకరించబడును. హాజరైన టెండర్ల సమక్షంలో అదే రోజు 03:30 ని. లకు టెండర్లు తెరవబడును. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

| వ. నెం | టెండరు వివరము | కాల పరిమితి | టెండరు | టెండరు డిపాజిట్ |
|---|---|---|---|---|
| 1) | పారిశుద్ధ్య కాంట్రాక్ట్ లేబర్లు - 4 | 01-04-2025 to 31-03-2026 | నెల 1 కి | 1000 (ఒకరికి) |
| 2) | ట్యాంక్ వాచరు కాంట్రాక్ట్ లేబర్లు-2 | 01-04-2025 to 31-03-2026 | నెల 1 కి | 1000 (ఒకరికి) |
| 3) | వీధి దీపముల రిపేరు కాంట్రాక్ట్ లేబర్లు-1 | 01-04-2025 to 31-03-2026 | నెల 1 కి | 1000 (ఒకరికి) |

నోట్: గత అనుభవము గల వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, వేల్పూరు

# అభివృద్ధి, సంక్షేమం.. మా ప్రభుత్వానికి రెండు కళ్లు

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**పెనుకొండ,మార్చి 15 (వార్తాప్రభ) :** అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. కేవలం ఎనిమిది నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామం నుంచి కల్లుకుంట క్రాస్ వరకు రూ.75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామన్నారు. రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73 పనులు 5 కోట్లా 75 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశామన్నారు. ఎన్నో ఏళ్ల ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రూ.2.80 కోట్లతో నల్లురు నుంచి కల్లుకుంట బ్రిడ్జి పనుల త్వరలో పూర్తికానున్నాయని మంత్రి సవిత వెల్లడించారు.

**రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్ల నిర్మాణం..**

మండలంలో రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.కోటీ 20 లక్షలతో నల్లూరు నుంచి దండేపల్లి క్రాస్ వరకు బీటీ రోడ్డు నిర్మించనున్నామన్నారు. రూ.కోటీ 30 లక్షలతో దొడగట్ట నుంచి డీఆర్ కొట్లాల వరకూ మరో బీటీ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశామన్నారు.


22వ వర్ధంతి

మంచికి, మానవత్వానికి మారుపేరైన మీరు మా అందరిని వీడి నేటికి 22 సంవత్సరాలు గడిచినను మీ మధుర జ్ఞాపకాలు మాలో పదిలంగా ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ.. మీ ఆత్మ శాంతి కోసం నేడు వికలాంగులకు అన్నదానం, విద్యాదానం, వస్త్రదానం చేస్తూ సదా మీ స్మరణలో..



స్వర్గీయ వెంకట లక్ష్మమ్మ

మరణం : 16-03-2003

మీ

సగిలి చారిటబుల్ ట్రస్ట్

శ్రీ మురళి మనోహర్ రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ

డా॥ జయభారత్ రెడ్డి, ట్రస్టీ

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో మేము సైతం



**విస్సన్నపేట,మార్చి 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ప్లాస్టిక్ నిషేధ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్, ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మి కుమారి, ఇన్చార్జ్ ఈవోపీఆర్డి హరికృష్ణ కుమార్, టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు ప్లేట్లు కవర్లు వినియోగాన్ని పూర్తిగా మానివేయాలి అన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..



**గిద్దలూరు, మార్చి 15 (వార్తాప్రభ) :** గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష వ్రాయడానికి అవసరమైన పరీక్ష ప్యాడ్, పెన్నులు, స్కేల్ మొదలైన పరీక్ష సామాగ్రి ని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు తన సొంత నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మ మ్మ కు శనివారం అందజేయగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మొర్రి. పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయులుగా ఇదే పాఠశాలలో పనిచేస్తూ ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు సహకరిస్తున్నారని తెలిపారు. మొర్రి. పిచ్చ య్య మాట్లాడుతూ పరీక్షలు వ్రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ 10.వ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులు తీసుకొచ్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైనది

● జిల్లా పశుసంవర్ధక శాఖ జేడి హనుమంతరావు



**మైలవరం,మార్చి 15 (వార్తాప్రభ) :** పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైనదని,ఈ వ్యాధి సోకకుండా పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. హనుమంతరావు అన్నారు.జాతీయ పశువ్యాధు ల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో ని పుల్లూరు గ్రామ పశువైద్య శాఖ ఇంచార్జి అధికారి డాక్టర్ టి.దివ్య (విఏఎస్)ఆధ్వర్యంలో చంద్రగూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని హనుమంతరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1వ తేదీ ప్రారంభమైన గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ ప్రక్రియ మార్చి నెలాఖరు వరకు జరుగుతుందని తెలిపారు.3 నెలల వయసు పైబడిన పశువులన్నింటికీ ఉచితంగా టీకాలు ఇస్తున్నట్లు తెలిపారు. పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయక, నడవలేక నీరసిస్తాయన్నారు.పాడి పశు వుల్లో పాల ఉత్పత్తి పడిపోతుందన్నారు.వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయకుంటే మరణించే అవకాశం ఉందన్నారు.పశుపోషకులు పశు వులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఏడి(ఏ వి హెచ్)డాక్టర్. వి.హరి హరినాథ్ పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సౌందర్య శిఖరం అమ్మ పుస్తకావిష్కరణ



**కాకినాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** పీసపాటి చంద్రశేఖర్ రచించిన సౌందర్య శిఖరం అమ్మ పుస్తకావిష్కరణ సభ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది ఈ సభకు అధ్యక్ష వహించిన ఆదిత్య సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ అమ్మ ఔన్నత్యాన్ని తెలిపే పుస్తకం అనే పుస్తక రచయిత చంద్రశేఖర్ అద్భుతంగా రక్షించాలని అన్నారు.పుస్తకాన్ని ఆవిష్కరించిన సినీ దర్శకులు వంశీ మాట్లాడుతూ అమ్మ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం అని అభిప్రాయపడ్డారు. ఆత్మీయతగా విచ్చేసిన మాజీ ఎంపీ వంగ గీత మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యే రీతిలో రచయిత ఈ పుస్తకాన్ని రచించారన్నారు. మరో ఆత్మీయ అతిథి మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ అమ్మని ప్రేమించే వాళ్ళందరూ ఈ పుస్తకాన్ని చదవాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వై డి రామారావు మాట్లాడుతూ అమ్మ విశిష్టతను ఇంతకన్నా గొప్పగా ఎవరు రాయలేరు అన్నారు.విశ్రాంత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టేకు వేణుగోపాలరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. చివరగా పుస్తక రచయిత ఫేస్ వాష్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తన జీవితంలో తల్లి చాలా ప్రభావం చూపారని ఆమెకు ఒక కుమారునిగా అందించిన కానుక అనే పుస్తకావిష్కరణకు సహాయ సహకారాలు చేసిన ఆదిత్య విద్య సంస్థల వారికి, చైర్మన్ శేషారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రచయితను అతిథులు ఘనంగా సత్కరించారు ఈ సభలో గోడపర్తి సత్యనారాయణ ,ర్యాలి ప్రసాద్, కొండూరి రామరాజు, దేవినేని రమణ, చిరంజీవి ,వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణానికి హానికరం-ఎంపిడివో అనురాధ

● సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధం పై మైలవరం పట్టణంలో అవగాహన ర్యాలీ, మానవహారం








**మైలవరం,మార్చి 15 (వార్తాప్రభ) :** పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులపై నిషేధాన్ని కఠినంగా అమలుచేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక ఎంపిడివొ పి.అనురాధ అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా,మైలవరం గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధంపై ఆ గ్రామ పంచాయితీ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి ఆధ్వర్యంలో, ఈవో రఫీ పర్యవేక్షణలో శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు,అధికారులు,స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ప్లాస్టిక్ నిషేధం పై సమరభేరీ మోగించారు.వీరంతా సే నో టు ప్లాస్టిక్ అని ముద్రించిన టి షర్టు ధరించి ర్యాలీగా వెళ్లి వ్యాపారస్తులు, విక్రేతలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దంటూ సూచించారు.వారికి క్లాత్ బ్యాగులను అందజేసి ఇలాంటి వాటిని వాడేలా వినియోగదారులను ప్రోత్సహించాలని వ్యాపార స్తులకు సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ప్రధాన కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడివొ అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం అమలుపై ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిత్య జీవితంలో ఒక భాగమైందని, ఏ ఇంట్లో చూసినా ఇవి ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. రీ సైక్లింగ్‌కు ఉపయోగపడని ప్లాస్టిక్ సంచులు అతిగా వాడి ఎక్కువగా పడేస్తున్నారన్నారు. దీంతో భవిష్యత్తు లో చాలా ప్రమాదం సంభవిస్తుందన్నారు.వీటి వాడకం వల్ల అవి భూమిలో కరిగిపోవడంలేదని తెలిపారు.దీంతో జంతువులు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయన్నారు. ఏటా భారీ సంఖ్యలో పక్షులు, జీవులు ఈ ప్లాస్టిక్ బారిన పడి నశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా, వెలుగు ఎపిఎం శ్యామ్యూల్,వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధికి పనులకు రూ .1,82,501 విరాళం అందజేసిన పొట్లూరి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు





**హనుమాన్ జంక్షన్,మార్చి 15 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో అభివృద్ధి నులకు పొట్లూరి వెంకటేశ్వరరావు రూ 102501, వెంకటేశ్వరరావు చిన్న కుమార్తె, చిన్న అల్లుడు కేశినేని వెంకట రాజేష్, నళిని దంపతులు రూ 80000, పరుచూరి బుచ్చిరా మయ్య రూ 5000, గొర్రె పత్తి నాగమణి రూ 5001, యార్లగడ్డ నాగేశ్వరరావు రూ 1116, కన్నెగంటి రాజశేఖర్ రూ 12750, కొల్లి రమ్య రూ 20000, ఉప్పలపాటి వీర శంకర్ రూ10116,కొల్లి లక్ష్మీ లావణ్య రూ 5116, పరుచూరి సురేష్ రూ1116, పరుచూరి సత్యనారాయణ రూ 5116, ఏ ఆంజనేయులు రూ 5000, బి సంజయ్ రూ 5000, కొత్తపల్లి రాజేశ్వరరావు రూ 5116, ఉప్పలపాటి చక్రధర్ రూ 5116, బోయపాటి మాధవరావు రూ 336, గూడవల్లి సురేష్ బాబు రూ 5116, మాగంటి రవి రూ10116, కోగంటి కమల కుమారి రూ 5555, నర్రా విజయభాస్కరరావు రూ 25000,చల్లగొళ్ళ అభయ్ రామ్ రూ 25058, పర్వతనేని రియాన్ష్ రూ 12529 పర్వతనేని వియ రూ 12529,చెన్నుపాటి చంద్రశేఖర రావు రూ 5000, దొప్పలపూడి వెంకటేశ్వరరావు రూ 5116, తుమ్మల శ్రీనివాసరావు రూ 5116, బొప్పన సాయి తేజ రూ 2116, కామినేని తేజ కృష్ణ కుమార్ రూ 5116, తూమాటి శంకర్రావు రూ 5116, వీరపునేని రాజేశ్వరరావు రూ 10116, దొడ్డపనేని రంగారావు రూ 5000, ఘంటా కోటేశ్వరరావు రూ 5116, తుమ్మల బాబురావు రూ 5016, త్రిపురనేని సత్యనారాయణ రూ 10000, మున్నంగి శేషగిరి రావు 50116, దొడ్డపనేని రాధాకృష్ణ 10000,రూపాయలు విరాళం అందజేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశా ధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి పనులకు గత 15 రోజులుగా 487247 రూపాయలు వచ్చినట్లు తెలియజేశారు. అభివృద్ధి పనులకు ఇప్పటివరకు 892429 రూపాయలు విరాళాలు వచ్చాయని, అభివృద్ధి పనులు ఉగాది నాటికి పూర్తి అవుతాయని విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పనులకు నిధుల సేకరణలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న, పొట్లూరి రాము, వీరపనేని రాజేశ్వరరావు, కొత్తపల్లి రామకృష్ణ, పరుచూరి ధన కోటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్, పరుచూరి రామకృష్ణ లకు ఆమె అభినందనలు తెలియజేశారు.

## కుంటముక్కల లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్



**జి.కొండూరు,మార్చి 15 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ వంగూరి కుమారి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయం, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ ని తరిమేద్దాం -పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు లు వాడకం వల్ల కలిగే అనర్ధాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పాని కి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మం డల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్ , కెనడి, ఎంపీటీసీ సందీపాము జయలక్ష్మి ,లంక నాగేశ్వరరావు,మన్నం నాగేశ్వ రరావు ,గ్రామ పంచాయితీ కార్యదర్శి డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లూరు లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ



**మైలవరం,మార్చి 15 (వార్తాప్రభ) :** మండలంలోని పుల్లూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి ఆధ్వర్యం లో, కె పి వి అంకబాబు పర్యవేక్షణలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనార్థాలు గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పురవీధుల లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.గ్రామంలో వ్యాపారస్తులు, విక్రేతలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దంటూ సూచించారు.వారికి క్లాత్ బ్యాగులను అందజేసి ఇలాంటి వాటిని వాడేలా వినియోగదారులను ప్రోత్సహించాలని వ్యాపార స్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం గ్రామపంచా యతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జన సైనికుడు మృతి





**అమలాపురం,మార్చి 15 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని తిరిగి వస్తూ గుండె పోటుతో ఆకస్మికంగా అమలాపురం నియోజకవర్గం, ఈదరపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు అడపా ప్రసాద్ (చిన్న) మరణించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ శాసన మండలి ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ పి.హరి ప్రసాద్ సూచనల మేరకు అమలాపురం నియోజకవర్గం నాయకులు నల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పి, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది అని తెలిపారు. మృతుడి తల్లికి తక్షణ ఖర్చులు నిమిత్తం అమలాపురం జనసేన తరపున రూ.50,000ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యాళ్ళ సతీష్, కలవకొలను తాతాజీ, ఏడిద శ్రీను, లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు, డా.నాగ మానస, నల్లా వెంకటేశ్వరరావు,గట్టెం వీరు,కరీం బాబా, ఎండి కరిముల్ల,నల్లా మూర్తి, కొప్పుల తాతాజీ, బండారు సురేష్, నల్లా చైతన్య, గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవులూరు లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్

● సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ



**జి.కొండూరు,మార్చి 15 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కవులూరు గ్రామంలో ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి ఐ. రామచంద్రరావు ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై గ్రామంలో ని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రామంలో వ్యాపారస్తులు, విక్రేతలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దంటూ సూచించారు. క్లాత్ బ్యాగులను మాత్రమే వాడాలని, వినియోగదారులు కూడా క్లాత్ బ్యాగులు వాడేలా ప్రోత్సహించాలని వ్యాపార స్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం,ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో అండగా ఉంటా

● ఎం.ఎల్.సీ. ఆలపాటి రాజేంద్రప్రసాద్..



**విజయవాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని పెండింగ్ లో ఉన్న బకాయిల విడుదల కి కృషి చేస్తానని కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేం ద్రప్రసాద్ అన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను ఆధ్వర్యంలో డి.పి ఆర్.టి.యు నాయకులు నేడు అలపాటి రాజేంద్రప్రసాద్ ని తన కార్యాలయంలో కలిసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా యం.యల్.సి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు గత ప్రభుత్వ కాలం నుండి రావలసిన బకాయిలను దశల వారీ గా విడుదల చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, నిరుద్యోగుల పట్టభద్రుల నిరుద్యోగుల సమస్యల పరిష్కారం పరిష్కారానికి నిబద్ధతతో కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మర్రి ప్రభాకర్, పి.నాగరాజు, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్ కుమార్, రాజా, సలహాదారులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు,సంపత్ కుమార్. కృష్ణ,గుంటూరు జిల్లాల కు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలి - సినీ హీరో సుమన్



**హైదరాబాద్, మార్చి 15 (వార్తాప్రభ) :** బీసీలకు మద్దతుగా, అండగా ఉంటానని సినీ హీరో సుమన్ మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీల బలోపేతానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పనకై మీ మద్దతు కావాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ మేము సైతం బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామనీ, బీసీల హక్కులకై పోరాటంలో భాగస్వాములమైతామని అన్నారు. నాయకులు టీఎస్ జీఎం టీవీఎస్ రాష్ట్ర సలహాదారు, జాతీయ బీసీ కౌన్సిల్ మెంబర్ ఎస్ మహేంద్ర నాథ్ యాదవ్, సర్పంచుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి మరియు పంటి వైద్య శిబిరం



**నందిగామ,మార్చి 15 (వార్తాప్రభ) :** పట్టణంలో జయ సిద్ధార్థ హై స్కూల్ లో శనివారం డెంటల్ అండ్ ఐ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీకాంత్ ఐ స్పెషలిస్ట్ మరియు డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్.హర్షిత లోయర్ సెక్షన్ టు హై స్కూల్ సెక్షన్ వరకు కూడా విద్యార్థులు అందర్నీ చెకప్ చేసి మెడిసిన్స్ అందజేశారు . ఈ అవకాశాన్ని పేరెంట్స్ కూడా వినియోగించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమం మొత్తాన్ని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాములపాటి రామ్మోహన్ జయ సిద్ధార్థ కరస్పాండెంట్ ( లైన్స్ క్లబ్ నెంబర్ ) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ కంటి ఆరోగ్యం గురించి కంటి రక్షణ గురించి కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకి అవగాహన కల్పించామని బాల్యం నుంచి దృష్టిలోపం సరిదిద్దడం వల్ల బాలల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. విద్యార్థుల యొక్క దంతాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించామన్నారు.

## ఘనంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం



**కిర్లంపూడి,మార్చి 15 (వార్తాప్రభ) :** కిర్లంపూడి గ్రామంలో పెంటకోట నాగబాబు సత్యవేణి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఏడవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో -ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులుతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు జ్యోతుల చంటి బాబును,ముద్రగడ గిరిబాబును కండువా వేసి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జ్యోతుల చంటిబాబు,ముద్రగడ గిరిబాబు ప్రారంభించారు.



# ఎడిటోరియల్

## ఆ 41 దేశాల వారికి అమెరికాలోకి నో ఎంట్రీ?

ఉద్యోగాల కోతలు, విదేశాలపై సుంకాలు వంటి ఆర్థిక చర్యలతో దూకుడు పాలన కొనసాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అమెరికాలోకి కొన్ని దేశాల పౌరుల ప్రవేశాన్ని నిషేధించేందుకు ట్రంప్ సర్కారు సన్నాహాలు చేస్తోందని వార్తలు వస్తున్నాయి. మొత్తం 41 దేశాలపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశాన్ని ఆయన ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఓ ఇంటర్నల్ మెమో లీక్ అయ్యిందని, ఇందులో ఆయా దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో మొత్తం 10 దేశాలు ఉన్నట్లు సమాచారం. అందులో అఫ్గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులకు అమెరికా వీసాలను పూర్తిగా నిలిపివేయనున్నారని సమాచారం. ఈ జాబితాలో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలు ఉన్నాయి. వీటి పౌరులకు పర్యాటక, విద్యార్థి వీసాల జారీ నిలిపివేయాలని నిర్ణయించామని మెమోలో పేర్కొన్నారు. అయితే కొన్ని మినహాయింపులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ దేశాలకు 60 రోజుల్లోపుగా తమ భద్రతా విధానాల్లో మార్పులు చేయాలని సూచించారు. వారు చర్యలు తీసుకోకపోతే, వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని అమెరికా యంత్రాంగం భావిస్తోంది. అమెరికా మీడియా ఈ జాబితాను ప్రచారం చేయగా, అధికారికంగా ఇంకా మార్పులు జరిగే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం పొందిన అనంతరం దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం. ఇది ట్రంప్ తీసుకున్న మొదటి నిర్ణయం కాదు. గతంలోనూ, ఆయన అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాలపై ప్రయాణ నిషేధం విధించారు. ఆ నిషేధాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది .2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళిక గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్ వంటి దేశాల పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని ప్రకటించారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే వ్యక్తులను అమెరికాలోకి రానివ్వబోమని స్పష్టం చేశారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం



**మచిలిపట్నం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గోపాల నగర కు చెందిన గొట్ట మాధురి అనే మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న మహిళ కు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సేకరించిన వివరాలు మాత్రమే గోపాల్ నగర్ కు చెందిన జి మాధురి ఇద్దరు కుమార్తెలతో జీవితం హాయిగా సాగిపోతున్న తరుణంలో అత్త ,తరచు కోడలి తో గొడవ పడుతూ ఉండేది. ప్రతిరోజు ఏదో ఒక సందర్భంలో అత్తకు కోడలు కు మధ్య ఏదో ఒక సందర్భంలో ఘర్షణ జరుగుతూనే ఉంటుంది. అత్తను ఎదిరించలేక ఇటు భర్తకు చెప్పుకోలేక మాధురి సతమతమవుతోంది. రోజు లాగానే గత రోజు శుక్రవారం సాయంత్రం అత్త తో ఘర్షణ జరిగింది. అత్త తరచూ తనతో గొడవ పడుతుందని మనస్థాపంతో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నిద్రమాత్రలు మింగిన మాధురి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. శనివారం ఉదయం భర్త నిద్ర లేపుతున్నా లేవకపోవడంతో అనుమానం వచ్చి గదిలో పరిశీలించగా నిద్ర మాత్రలు మింగినట్టు తెలుసుకున్నాడు. వెంటనే మాధురి ను భర్త, ఇద్దరు కుమార్తెలు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందించి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు కుటుంబ సభ్యులకు తెలపడంతో ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

## టిప్పర్ ఢీ వృద్ధుడు మృతి



**మచిలిపట్నం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం స్థానిక బైపాస్ రోడ్డు లో టిప్పర్ అతివేగంగా యాక్టివా ద్విచక్ర వాహనదారుడను ఢీకొట్టింది. టెంపుల్ కాలానికు చెందిన అబ్దుల్ ఉస్మాన్ (60) అక్కడకక్కడే మృతి చెందాడు. సేకరించిన వివరాలు ప్రకారం బైపాస్ రోడ్ లోని టెంపుల్ కాలనీకి చెందిన అబ్దుల్ ఉస్మాన్ ప్రతిరోజు ఉదయం తన ద్విచక్ర వాహనంపై టీ కొట్టుకి వచ్చి టీ త్రాగి వెళ్తూ ఉండేవాడు. ప్రతిరోజు లాగానే శనివారం ఉదయం 6 గంటలకు బైపాస్ రోడ్ లోని టీ కాంటీన్ కు తన వైట్ యాక్టివా ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అతి వేగంగా వెనక నుండి టిప్పర్ వచ్చి ఢీ కొట్టి కొంత దూరం ఇడ్చుకు వెళ్లడంతో వృద్ధుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతునకు ఐదుగురు సంతానం కలదు. వృత్తిరీత్యా లారీ డ్రైవర్ గా జీవన సాగిస్తున్నాడు. కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న అబ్దుల్ ఉస్మాన్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగి, కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. టిప్పర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా కలెక్టర్, ఎమ్ పి, ఎమ్మెల్యే,పాల్గొన్న కార్యక్రమాన్నే ఐజాక్ చేసిన ఘనుడు

- విమానాలు,పెద్ద పెద్ద ఓడలు, రైళ్లు,బస్సులు, కార్లు, ఐజాక్ చేయడం విన్నాం,చూశాం
- హే..మాధవా.ఇదేమి పనయ్యా.. అంటూ తలలు పట్టుకొంటున్న పశ్చిమ తెదేపా నాయకులు



: జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఎమ్ పి, కేశినేని చిన్ని,ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,ఆలింకో సంస్థ ప్రతినిధి రవిశంకర్ తదితరులు పాల్గొన్న దృశ్యం



ఈ కార్యక్రమంలో తాను మాత్రమే పాల్గొని ప్రసంగించినట్టుగా ఫోజులు ఇచ్చి తెదేపా గ్రూపుల్లో,స్థానిక మీడియాకి పంపిన ఫోటో...

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచంలో, దేశంలో, రాష్ట్రాల్లో విమానాలు, పెద్ద పెద్ద ఓడలు, రైళ్లు, బస్సులు, కార్లు ఐజాక్ చేయడం అందరికీ తెలిసిందే.... కానీ విజయవాడలో జిల్లా కలెక్టర్, విజయవాడ ఎమ్ పి,ఎమ్మెల్యే, కేంద్ర సంస్థ అలింకో ప్రతినిధులు స్వయంగా పాల్గొని విభిన్న ప్రతిభా వంతులు వందలాది మందికి ఉపకరణాలు అందించిన ఓ గొప్ప కార్యక్రమాన్నే ఐజాక్ చేసిన ఓ ఘనుడు ఇదంతా తన చేతులు మీదుగా జరిగినట్లు ఆ కార్యక్రమంలో తానే మాట్లాడినట్టు ప్రచారం చేసుకోవడంతో నగరంలో తెదేపా నాయకులు హే..మాధవా.. ఇదేమి పనయ్యా.. అంటూ తలలు పట్టుకొంటున్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ అలింకో సంస్థ సహకారంతో నగర ఎమ్ పి కేశినేని చిన్ని ఆధ్వర్యంలో పి బి సిద్దార్థ ఆడిటోరియంలో విజయవాడలో మూడు నియోజకవర్గ పరిధిలోని 715 మందికి బ్యాటరీ ట్రై సైకిళ్ళు, ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, సంక కర్రలు ఉచితంగా పంపిణీ చేశారు. పైగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడిన ఏ సందేశం లేకుండా తానే ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు గా ఆ మహానీయుడే వీరందరికీ ఆ ఉపకరణాలు అందించినట్టుగా ప్రెస్ నోట్ తయారు చేసి పశ్చిమ నియోజకవర్గ మీడియా వారినే దారి మళ్లించే ప్రయత్నంలో భాగంగా మీడియా వారికి, తెదేపా వాట్సాప్ గ్రూపుల్లో హల్ చల్ చేయడంతో విజయవాడ నగరంలో తెదేపా నాయకులు అవాక్కయ్యారు. అలాగే పశ్చిమ తెదేపా నాయకులు హవ్వా.. అంటూ నోర్లు వెళ్ళబెట్టారు. పశ్చిమ నియోజకవర్గ స్థాయి తెదేపా నాయకుడు పెద్దలు పాల్గొన్న ఇలాంటి ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ కార్యక్రమాన్ని కూడా తనే చేయించాననేంతగా బరితెగించి ప్రచారం చేసుకొన్న ఆ ఘనుడు ఘనకార్యక్రమం తెదేపా నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి వారిపై తెదేపా నగర నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో.... తెదేపా నాయకులే ప్రకటించాలని పశ్చిమ తెదేపా నాయకులు కోరుతున్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవలం ప్రజల సహకారంతోనే సాధ్యం

- విజయవాడ నగర రాయన భాగ్యలక్ష్మీ
- సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పూర్తి స్థాయిలో జరగాలి
- విజయవాడ నగర కమిషనర్ ధ్యాన చంద్ర





**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవల ప్రజల సహకారంతోనే సాధ్యమని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్, రాయన భాగ్యలక్ష్మి లు అన్నారు. శనివారం ఉదయం వన్ టౌన్, పంజా సెంటర్ లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్ ధ్యానచంద్ర తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవలం ప్రజల సహకారంతోనే జరుగుతుందని, ఇప్పటి వరకే ప్రజల సహకారంతో భారతదేశంలోనే ఉత్తమ స్థానాలను స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ నగరపాలక సంస్థ పొందిందని, ప్రత్యేకంగా కొండ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వాహన చేయటం ఎంతో కఠినమైన పరిస్థితిని, విజయవాడలో అటువంటి కొండ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అహర్నిశలు శ్రమిస్తూ విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ అభినందనీయమని అన్నారు. ప్రజలందరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వస్తువులు కొనటానికి బయటకు వెళ్ళినప్పుడు వారి ప్రయాణంలో పర్యావరణహితమైన సంచులను భాగం చేసుకోవాలని తద్వారా మనం కాలుష్యాన్ని తగ్గించే దిశలో ప్రయాణిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించారని, ప్రజలందరూ దీనికి సహకరిస్తూ కేవలం గుడ్డ సంచులను, జూట్ సంచులను వాడాలని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను పూర్తిస్థాయిలో నిలిపివేయాలని, అవి పర్యావరణాన్ని హాని కలిగిస్తాయని, భూమిలో కలవటానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని, దాని నివారించేందుకు పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం కొనటం అమ్మకం నిషేధం పూర్తి స్థాయిలో జరగాలని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను డ్రైన్లో పడేస్తున్నారని, అవి మురుగు పారుదలకు ఆటంకం కలిగిస్తున్నాయని, వర్షాకాలంలో నీరు రోడ్డుపైకి చేరి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నాయని, ప్రజలందరూ దీన్ని గ్రహించి, డ్రైన్ ల లో ప్లాస్టిక్ వ్యర్థాలను వెయ్యకుండా, సింగిల్ యూస్ ప్లాస్టిక్ను నిషేధించడమే కాకుండా పర్యావరణహితమైన వస్తువులను వాడుతూ తమ వంతు సహాయాన్ని చేయాలని కోరారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు ఏమేమి ఉన్నాయి, ఎన్ని రకాలుగా ఉన్నాయి, వాటికి ప్రత్యామ్నాయాలు ఏమేమి ఉన్నాయి, ప్రజలు మలేరియా బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు చేస్తున్న వివిధ కార్యక్రమాలు ఏంటి, వంటి విషయాలపై అవగాహన కల్పించిన స్టాల్ ను విచ్చేయటమే కాకుండా ప్రజలకు మొబైల్ వ్యాన్ ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాన్ వద్ద అక్కడ పాల్గొన్న ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ ద్వారా పంజా సెంటర్ లో ఉన్న వ్యాపారస్తులకు ప్రజలకు సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా నగర కమిషనర్ ధ్యానచంద్ర, మేయర్ రాయన భాగ్యలక్ష్మి , పూల వ్యాపారి వద్ద కెళ్లి, పూలుకొని పర్యావరణహితమైన సంచులు వేసుకొని ప్రజలు కూడా ఇలాగే పర్యావరణహితమైన వస్తువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చిన వన్ ఎర్త్ వన్ లైఫ్ వారు పెట్టిన ప్రత్యేక స్టాల్ ను వీక్షించారు, ప్రజలు ఇంటి వద్దనే ఎరువులు తయారు చేసే విధానంలో వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబ్దుల్ అకిబ్ అర్షద్, ఉమ్మిడి వెంకటేశ్వరరావు, బోయి సత్యబాబు, మరుపిళ్ళ రాజేష్, మహదేవ్ అప్పాజీరావు, అధికారులు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, అసిస్టెంట్ ఎగ్జామినేటర్ ఆఫ్ అకౌంట్స్ సుబ్బారెడ్డి, వన్ ఎర్త్ వన్ లైఫ్ అడ్మిన్ లీలాకుమారి వారి బృందం, తదితర్లు పాల్గొన్నారు.

# గుండె జబ్బుల పట్ల అప్రమత్తత అవసరం



**విజయవాడ పశ్చిమ మార్చి 15:(వార్తా ప్రభ ప్రతినిధి)**గుండె సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తత కలిగిఉండటం ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్యులు పి.వి.ఆర్.ఎస్. సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. కె.బి.ఎన్. కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త నిర్వహణలో శనివారం గుండె జబ్బులు, అవయవ దానం పై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులు ముసలి వారికి మాత్రమే వస్తాయనేది అపోహ మాత్రమే అని, 20 ఏళ్ళ యువతరం కూడా ఈ వ్యాధులకు గురవుతున్న సందర్భాలు ఇటీవల ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. వంశపారంపర్యంగా గుండె వ్యాధి చరిత్ర కలవారు మరింత అప్రమత్తతగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు వ్యాయామం, యోగా, నడకకు తగిన సమయం కేటాయించాలని, ఆహారపు అలవాట్లు, దూమపానం, మద్యపానం అల వాటు ఉన్నవారికి రిస్క్ ఎక్కువగా ఉంటుందని వివరించారు. గుండె సంబంధ వ్యాధులు, నివారణ, చికిత్స తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యువతరం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, చదువుతో పాటు ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సాంబశివరావు విద్యార్థుల చేత అవయవదాన ప్రతిజ్ఞ చేయించారు. ఆయుష్ హాస్పటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, అధ్యాపకులు శాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్లలో ప్రజల అభిప్రాయాలు తీసుకోండి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్న క్యాంటీన్లో ప్రజల అభిప్రాయాలు కచ్చితంగా తీసుకోవాలని అన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శనివారం ఉదయం గాంధీజి మహిళ కళాశాల వద్దగల అన్న క్యాంటీన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గాంధీజి మహిళా కళాశాలలో గల అన్న క్యాంటీన్లో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి అభిప్రాయాన్ని సేకరించే ప్రక్రియను పరిశీలించారు, నగర పరిధిలోగల అన్న క్యాంటీన్లలో నోడల్ ఆఫీసర్లు ప్రజల అభిప్రాయాలను తీసుకొని దానికి అనుగుణంగా అన్న క్యాంటీన్ నిర్వహణపై మెరుగైన సేవలు అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## శాంతి భద్రతల పరిరక్షణే కాదు పరిసరాల పరిశుభ్రంగా కూడా భుజాన వేసుకున్న నగర పోలీసులు

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్లు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు





**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణతో పాటుగా పరిసరాల పరిశుభ్రత భాద్యతలు కూడా భుజాన వేసుకొన్నట్టున్నారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం అన్ని పోలీస్ స్టేషన్లలో ఆయా పోలీస్ స్టేషన్లోని సిబ్బందిచే పోలీస్ స్టేషన్ మరియు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటించారు. పిచ్చి మొక్కలు తొలిగింపు చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించిన సూపర్నెంట్ ఆశాలత.



**మచిలిపట్నం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సూపర్నెంట్ ఆశాలత ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం పరిసరాల పరిశు భ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి మూడో శనివారం సూపర్డెంట్ డా " ఆశాలత, డిప్యూటీ సూపర్డెంట్ డా"నాయక్, ఆర్ ఎమ్ ఓ డా" నిరంజన్ ఆసుపత్రి సిబ్బంది తో ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను, గడ్డి మొక్కలను శుభ్రపరిచి రోడ్లను చీపిరితో ఊడ్చారు. ఖాళీ ప్రదేశాలలో పచ్చదనం కోసం మొక్కలు నాటారు. ప్రతిరోజు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతున్న శానిటేషన్ వర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ వర్కర్లు ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుతున్నందున శానిటేషన్ వర్కర్లను అభినందించి నగదును బహుకరించారు. శానిటేషన్ వర్కర్లను ప్రోత్సహించడం కోసం వారితో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కార్పొరేటర్ ,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలకు మరియు బీసీ కార్పొరేషన్ లోన్ లు మంజూరు ప్రకటన విడుదల చేశారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఇబ్రహీంపట్నం ఎండిఓ సునీత శర్మ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు తమ సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎండిఓ తెలిపారు. అదే విధంగా ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు కాపు ఓసీ-కాపు, బలిజ,తెలగ, మేదరి మరియు కుమ్మరి / శాలివాహన కులములకు2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు కాపు కార్పోరేషన్లకు సంబంధించిన లబ్దిదారులకు బిసి కార్పోరేషన్, కృష్ణా వారి ద్వారా వివిధ పథకముల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు గాను, దరఖాస్తుదారులు ఆన్ లైన్ లో తేదీ.22.03.2025 లోగా దరఖాస్తు చేసుకొనవలెనని కోరారు.

# వంగవీటి మోహన రంగా విగ్రహాలను ఉచితంగా అందిస్తాం

**ఆంధ్రా తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాళ్ల పాలెం బుజ్జి**

**విజయవాడ పశ్చిమ మార్చి 15: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని మండల కేంద్రాల్లో ప్రతిష్టించేందుకు స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు విగ్రహాలను తమ సంస్థ తరఫున ఉచితంగా అందజేస్తామని ఆంధ్రా తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాళ్ల పాలెం బుజ్జి చెప్పారు. శనివారం 45వ డివిజన్లోని వంగవీటి మోహన రంగా జంక్షన్ (సితార సెంటర్) వద్ద ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తమ రాధా రంగా మిత్రమండలి తరఫున ఇప్పటికీ 149 విగ్రహాలను ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. 150వ విగ్రహాన్ని 15 అడుగుల ఎత్తున తయారు చేయించి ఇవ్వాలని తాము నిర్ణయం తీసుకున్నామని, అయితే ప్రముఖంగా మండల కేంద్రంలో నెలకొల్పేందుకు ఆసక్తి కలవారు తమను సంప్రదిస్తే వారికి నెలరోజుల్లోపే 15 అడుగుల స్వర్గీయ రంగా విగ్రహాన్ని అందజేస్తామని ప్రకటించారు. అలాగే ఆ విగ్రహాన్ని వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరింప చేస్తామని చెప్పారు. కులమతాలకు అతీతంగా తమ చారిటబుల్ ట్రస్టులో వివిధ రంగాల్లోని ప్రముఖులకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. ప్రముఖ కాపు నాయకులు మైలవరపు దుర్గారావు





మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఏ ఒక్క కులానికి పరిమితమైన వ్యక్తి కాదని, ఆయన ఒక అజేయమైన మహా శక్తి అని కొనియాడారు. స్వర్గీయ రంగా విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్న రాధా రంగా చారిటబుల్ ట్రస్ట్ ను ప్రశంసించారు. ఆంధ్రా తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నుపాటి శ్రీనివాస్ ,అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి , ఉపాధ్యక్షులు గోళ్ళ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన స్వర్గీయ రంగా 150వ విగ్రహం ఏర్పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తామనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి సామాజిక వర్గ ప్రముఖురాలు తుపాకుల రమణమ్మ మాట్లాడుతూ తన సామాజిక సేవలను గుర్తించి చారిటబుల్ ట్రస్ట్ లో తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించే బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తానని చెప్పారు. కాగా చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ యూత్ అధ్యక్షులుగా భూసా నరేంద్ర బాబు , మహిళామండలి అధ్యక్షురాలు గా తుపాకుల రమణమ్మ ని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు చెల్లువెంకటేష్ ,ఇబ్రహీంపట్నం మండలం ఉపాధ్యక్షులు వేమూరి వెంకటేశ్వరరావు ,రాయలుసేన ఈశ్వర్ , కాపు నాయకులు దొడ్ల రాజా ,మారాసు కృష్ణ మోహన్ , తెలుగుదేశం 45వ డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ





**విజయవాడ పశ్చిమ, మార్చి 15:(వార్తా ప్రభ ప్రతినిధి)** మజ్జిగ, బాదంపాలు, కొబ్బరినీరు వంటి చలువ చేసే పదార్థాలు తీసుకోవటం, ఎండబారిన పడకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ చెన్న కిశోర్ కుమార్ సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలల్లో వడదెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. న్యూ రాజరాజేశ్వరీ పేటలోని కేర్ అండ్ షేర్ పాఠశాల, రాజీవ్ నగర్లోని రాజీవ్ గాంధీ మునిసిపల్ హై స్కూల్ విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిశోర్ కుమార్ మాట్లాడుతూ వడదెబ్బ తగిలినప్పుడు బాగా గాలి తగిలేలా రోగిని ఉంచి, శరీరాన్ని చల్లబరచాలని, ఐస్ ప్యాక్ వెయ్యాలని సూచించారు. ప్రతిరోజు ఐదు లీటర్ల వరకు నీరు తాగడం వలన వడదెబ్బను నివారించవచ్చన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, ఎం.శాంతిబాబు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**విజయవాడఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని , ఎమ్మెల్యే గద్దె**







**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పర్యావరణానికి హానికరమైన 19 రకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించిందని, ఆ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలి. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపునిచ్చారు.పోల్యూషన్ కంట్రలో బోర్డ్, ఆటోనగర్ ఐలా సంస్థ, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహానాడు రోడ్ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా అధికారులు, నాయకులు పర్యావరణాన్ని కాపాడతామని ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం నిషేధించిన 19 రకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులపై ప్రజలకు అవగాహన కలిగించే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యావరణ పరిరక్షణం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా వుంచటంలో ప్రజలందరూ మరింతగా బాధ్యతగా వుండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రజలు రోజుకు కొంత సమయం కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని కోరారు. అదే విధంగా ప్రజలందరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ,వాటి స్థానంలో పర్యావరణహితమైన సంచులను , వస్తువులను వాడటం అలవాట చేసుకోవాలన్నారు. తద్వారా కాలుష్యాన్ని తగ్గించే దిశలో ప్రయాణిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పర్యావరణానికి హానికరంగా తయారైన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను సమాజం నుంచి తరిమికొట్టాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యం అన్నారు. మొక్కలు పెంపకం, పర్యావరణ పరిరక్షణ పై పిల్లలకు చిన్నప్పటి నుంచే అవగాహన పెంచాలన్నారు. ప్రతి ఒక్కరూ జూట్ సంచులను మాత్రమే వాడాలని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వినియోగం పర్యావరణానికి హాని కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాస్, జెడ్.ఎమ్.ఎ.పి.ఐ.ఐ.సి జోనల్ కమిషనర్ కె.బాబ్జీ, ఐలా మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గా ప్రసాద్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ లతో పాటు స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గమ్మకు భక్తి పూర్వక సంగీతార్చన

**భక్తులకు, శ్రోతలను,ఆకట్టుకున్న వనిత సురేష్ భక్తి గీతాలాపనలు**






**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సకల కళా ప్రియ అయిన కనకదుర్గమ్మవారికి శనివారం ఉదయం ఇంద్రకీలాద్రిపై భక్తి శ్రద్ధలతో సంగీతార్చన జరిగింది. ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి వనిత సురేష్ గాత్ర కచేరి తో ఇంద్రకీలాద్రిపై భక్తులు పరవశించారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన కళావేదిక కేంద్రంగా శ్రీమతి వనిత సురేష్ తమ బృందం తో గాత్రకచేరి చేశారు. మూడు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో పలు అమ్మవారి కీర్తనలు ఆలపించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ శాస్త్రీయ సంగీతం మీద ఆసక్తితో గత 15 సంవత్సరాలుగా ఇండియా లోని అనేక ప్రాంతాల్లో గాత్ర కచేరి ప్రదర్శనలు ఇస్తున్నానని వనిత సురేష్ తెలిపారు.అంధ్రప్రదేశ్ లో మొదటిసారిగా విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో స్వరార్చణ చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ అవకాశం కల్పించిన పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) కు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయ కార్యనిర్వహణాధికారి రామ చంద్ర మోహన్,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వీనుల విందుగా సాగిన ఈ గాత్ర కచేరి ప్రదర్శనలో ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ మల్లాది రవికుమార్ తనయుడు శ్రీ మల్లాది శివానంద్ మృదంగం పై, కుమారి సింధు రాగేశ్వరి వయొలిన్ పై వాద్య సహకారం అందించారు.కార్యక్రమం అనంతరం గాత్ర కళా బృందం అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం ప్రసాదాలు అందజేశారు.

## వెస్ట్ ఎమ్మార్వో కార్యాలయం ఎమ్మార్వో ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ ఎమ్మా ర్వో కార్యాలయం సిబ్బంది శనివారం స్వచ్ఛ ఆంధ్ర కా ర్య క్ర మం నిర్వహించారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా పశ్చిమ ఎమ్మార్వో ఇంతియాజ్ పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా సిబ్బంది అందరూ కార్యాలయంలో, పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల మానవాళికి జరిగే నష్టాన్ని ఎమ్మార్వో ఇంతియాజ్ పాషా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రెబ్కా రాణి పునరుజ్జీవనం డి టి విజయలక్ష్మి , వి ఆర్ ఓ లు , వేణు, యేస్, యెహోబు, వినోద్, గోవింద్, పి.రాజేష్, చమాది జయదూర్, జయలక్ష్మి, సాహితీ, ఇందిరా, జాన్సీ, సుధా, జనకి, ఇంద్రజా,సిరి వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదాలత్ పలు సమస్యలపై అర్జీలు

**ఎఫ్ ఆర్ ఎఫ్ ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ ఇబ్రహీంపట్నం లో బిల్లుల చెల్లింపు కౌంటర్ ఏర్పాటు చేయాలని సిపిఎం విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం మార్చి 15(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం మండల కేంద్రము స్వర్ణ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన విద్యుత్ ఆదాలత్ కార్యక్రమంలో పలు సమస్యలు గుర్తించమని, మరి సమస్యలపై అర్జీలు స్వీకరించామని సి ఎఫ్ ఆర్ ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. అదేవిధంగా సిపిఎం పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్ ఆధ్వర్యంలోవిద్యుత్ వినియోగదారుల ప్రజల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం ప్రధాన పట్టణం లో బిల్లుల చెల్లింపు కౌంటర్ ఏర్పాటు చేయాలని సిపిఎం విజ్ఞప్తి చేశారు. నెలలో రెండు రోజులు ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కౌంటర్ ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కరెంట్ ట్రూ ఆఫ్, సర్ చార్జీలు భారాలు ప్రజలపై వేయ వద్దని, సోలార్ పవర్ విద్యుత్ ప్రజలకు భారం కాకుండా చూడాలని విజ్ఞప్తి.

## వైభవంగా పురవీధుల్లో శ్రీ వేణుగోపాలుడు ఊరేగింపు

● దారెంట బ్రహ్మరథం పట్టిన భక్తులు ● అడుగడుగునా వేణు గోపాలని నామస్మరణ
● భక్తి భావంతో పులకించిన పురవీధులు





**విజయవాడ పశ్చిమ మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట లో ఉన్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి నగర ఊరేగింపు శనివారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 120 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి గుడి యదువంశస్తుల చేతికి రావడం, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు చొరవతో రూ 1 కోటి నిధులు మంజూరు కావడం,శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్ల దేవాలయం కొత్త హంగులు, కొత్త ధ్వజ స్తంభం ఏర్పాటు పనులతో ఆలయం నూతన శోభ సంతరించుకున్న విషయం తెల్సిందే. దేవాలయంలో నిత్య పూజలు పునప్రారంభం సందర్భంగా శుక్రవారం సామూహిక పూజలు నిర్వహించారు. శనివారం కళ్యాణమూర్తులను నగర ఊరేగింపుగా అంగరంగ వైభవంగా దేవస్థానము నుండి గోవింద నామాలతో ఉత్తరం దిక్కుగా నెహ్రూ బొమ్మ సెంటర్, పంచముఖ ఆంజనేయస్వామి గుడి, కోమల విలాస్, బాలాజీ స్వీట్స్,సామరంగ చౌక్, శ్రీను హొటల్,కొత్త గుళ్ళు,అమ్మవారి గుడి పాత మెట్లుకు దారి మీదుగా పాత పోస్ట్ ఆఫీస్, రామాలయం మీదగా తిరిగి దేవస్థానముకు చేరుకింది. ఈ ఊరేగింపు లో స్థానికులు,స్వామి వారి భక్తులు,యాదవ కులస్తులు, విరివిరిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పాలకమండలి కమిటీ ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు మురిపాల దుర్గారావు, దేవర సురేష్ , నమ్మి భాను ప్రకాష్, బూర కనకారావు,సారిపల్లి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):**సమాజంలో ఉన్నయువత స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ బి సుమలత పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం లోని రాయల్ గార్డెన్ (విజ్ డమ్ స్కూల్)లో శనివారం సాయంత్రం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ గుంటూరు వారి ఆధ్వ ర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువత కోసం అనేక ఉపాధి శిక్షణ కార్య క్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య వృద్ధి సంస్థ వారు నిర్వహిస్తుందన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వి్ని చేసుకోవాలని కోరారు. సమాజంలో ఉన్న ప్రతి నిరుద్యోగులు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఏదో ఒక పనిలో నైపుణ్యం కలిగి ఉంటే వారు కుటుంబ అభివృద్ధి కోసం పాటు పడటానికి దోహదపడుతుందన్నారు. దిబిఆర్ సి రీజినల్ కో ఆర్డినేటర్ జే. రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డి.ఆర్.డి ఎ పిడి ఎ శ్రీనివాసరావు, కస్పాండెంట్ కే శారద, విజయవాడ సిటీ కో.ఆర్డినేటర్ అనిత నందటి పాల్గొన్నారు.



## మల సముద్రం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**పుట్టపర్తి మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గోరంట్ల మండల ంలోని మలసముద్రం పంచా యతి పరిధిలో పలు గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణమ్మ పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఉపసర్పంచ్ కమలాకర్ సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బివిఎన్ఆర్ హైస్కూల్ లో ఘనంగా సరస్వతి పూజ



**కలువాయి మార్చి 15 (వార్తాప్రభ)** బివిఎన్ఆర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్డి అబ్బాస్ అలీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా సరస్వతి పూజా కార్యక్రమం వార్షికోత్సవ సాంస్కృతి కార్యక్రమాలను ఉపాధ్యాయు లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ సరస్వతి దేవి కృప వల్ల విద్యార్థులందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించి పాఠశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని విద్యార్థుల కు తెలియజేశారు.పరీక్షలు ఏ విధంగా రాయాలో సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల సోషల్ అసిస్టెంట్ యు.లక్ష్మి నారాయణ వ్యాయామ ఉపాధ్యాయులు రాజా సొంత నిధులతో విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు స్కేల్ హెచ్ఎం చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని పాఠశాల సిబ్బంది విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలకై యాదవులకు ఆహ్వానం!!

● సమాజ సేవలోని ప్రతినిధులకు విశిష్ట గౌరవ వేదిక
● షడ్రుచుల ఉగాది వేళ తొమ్మిది రంగాలకు సత్కారం




**పెద్దపల్లి: మార్చి 15 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉగాది పురస్కారాలకై యాదవులకు యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు ఆహ్వానం పలికారు. సమాజ సేవలోని ప్రతినిధులకు విశిష్ట గౌరవ వేదిక తెలుగు సంవత్సరమైన ఉగాది పర్వదినం రోజు మార్చి 30వ తేదీన రాఘవపూర్ లోని రాధాకృష్ణ గార్డెనులో అందజేయబడతాయని తెలిపారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సాహితీ సాహిత్య రంగం, సాంస్కృతిక, రాజకీయ, మహిళా సాధికారత, స్వచ్ఛంద సేవ, విద్యారంగం, ప్రతిభా పురస్కార్ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న యాదవులకు అవార్డులతో సత్కార, సన్మాన కార్యక్రమాలు ఉంటాయని ఆసక్తి గల సేవకులు, ప్రతినిధులు మార్చి 23వ తేదీలోపు అప్లికేషన్లు పంపించాలని మాజీ జెడ్పిటిసి గంట రాముల యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిల్లారపు పర్వతాలు యాదవ్ కార్యక్రమంలో వివరాలను తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9133119919, 9010661282 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు కమాన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్ ఉడత పర్వతాలు యాదవ్, ముత్తారం మండలం అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, రామగిరి మండలాధ్యక్షుడు రాములు యాదవ్, యాదవ్ అఫీషియల్ %ఒ% ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, చేగొండ రవికుమార్ యాదవ్, సలేంద్ర రాజన్న యాదవ్, గొట్టెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు అమ్ముల భూమయ్య యాదవ్, ఎలిగేడు మండల అధ్యక్షుడు సిద్ది తిరుపతి యాదవ్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మెండే అంజయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహిళ మహాసభ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆవుల లతా యాదవ్, యాదవ్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి పెంట రవికాంత్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు నర్ర సాయి యాదవ్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు బత్తుల లింగం యాదవ్, పాలకుర్తి మండల అధ్యక్షుడు అట్ల శ్రీనివాస్ యాదవ్, పోల్ రాజు యాదవ్, లింగయ్య యాదవ్, ఎలుక రాజయ్య యాదవ్, రవి కుమార్ యాదవ్, పుట్ట రాజేందర్ యాదవ్, బండ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు అలుగు కలవర్ట్ ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, మార్చి 15( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలంలో ని పెనుగంచిప్రోలు గ్రామంలో చెరువు అలుగులు వరదల కారణం గా కొట్టుకుపోయిన కల్వర్ట్ ను ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ రాకపోకలకు ఇబ్బందిగా ఉందని. కల వర్ట్ ను మంజూరు చేయించినారు. ఈ పనులను తెలుగుదేశం పార్టీ మండల టీ డి పి అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. ఈ పనులు చూసి పెనుగంచిప్రోలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

## గ్రంధాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**విజయవాడ, మార్చి 15( వార్త ప్రభ )** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ గ్రంధాలయంలోపురం నందు ఈరోజు అనగా 3వ, శనివారం)స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులచే స్వచ్ఛ- ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడమైనది.తదుపరి గ్రంథాలయ పరిసర ప్రాంతాలు మరియు గంథాలయలోని పుస్తకాలు, ర్యాకులు పరిశుభ్ర పరచడమైనది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయం మన అందరిది ఈ గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకో వలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.పాఠకులు ఇలానే గ్రంథాలయ అభివృదికి సహకారం అందజేయాలని గ్రంథాలయ అధికారి కోరడమైనది.

# ఇబ్రహీంపట్నం లో రౌడీషీటర్ దారుణ హత్య

- తలపై ఇనుపరాడ్ తో దాడిచేసి హత్య
-ఇదే వర్గంలో మరొకరిపై హత్యాయత్నం.. తప్పించుకున్న బాధితుడు
- పోలీసుల అదుపులో ఐదుగురు అనుమానితులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 15(వార్తా ప్రభ ప్రతినిధి):** మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ పక్కన పార్కు స్థలంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం కంచికచర్లకు చెందిన రౌడీషీటర్ జరబాన వెంకటేష్ అలియాస్ వెంకట్ (43) కొంతకాలం నుంచి ఫెర్రీ ప్రాంతంలోని ఆర్టీసీ కాలనీలో నివసిస్తూ సెటిల్ మెంట్లు చేసుకుని జీవిస్తున్నాడు. ఒక హత్య కేసులో ముద్దాయిగా ఉన్న వెంకటేష్ కు స్థానికంగా కొంతమందితో స్నేహం కుదిరింది. గతంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి అనుచరుడిగా పేరుపొంది అధికారపార్టీ నాయకులతో మంచి సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హతుడు వెంకటేష్, ఫెర్రీకి చెందిన పొనమాల వేణు, చింతా వీరాంజనేయులు, కొప్పనాతి వీర్రాజు, పీతా రామకృష్ణ, జూపూడికి చెందిన సిహెచ్.వెంకటేశ్వరరావు, మరికొంతమంది కలిసి శుక్రవారం అర్ధరాత్రి ఫెర్రీ పార్కు స్థలంలో పీకలదాకా మద్యం సేవించారు. మద్యం మత్తులో ఉన్న వీరి మధ్య ఇసుక ట్రాక్టర్ల విషయమై వివాదం చెలరేగి ఘర్షణకు దారితీసినట్లు అనుకుంటున్నారు. మూడ్రోజుల క్రితం మైనింగ్ అధికారులు సీజ్ చేసిన ఇసుక అక్రమ ట్రాక్టర్లను విడిపించాలని పొనమాల వేణు హతుడు వెంకటేష్ ను కోరినట్లు చెబుతున్నారు. దీనిపై వెంకటేష్ కుదరదని చెప్పగా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. మద్యం మత్తులో ఉన్న రౌడీషీటర్ వెంకటేష్, మిగిలిన వ్యక్తులు ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో వెంకటేష్ తలపై ఇనుపరాడ్ తో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై కుప్పకూలిపోయాడు. ఈ క్రమంలోనే వెంకటేశ్వరరావు మెడకు టవల్ బిగించి హత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. అతను తప్పించుకుని అక్కడి నుంచి బయటపడినట్లు సమాచారం. తెల్లవారుజామున ఫెర్రీ ఘాట్ వద్దకు వచ్చిన స్థానికులు విషయం తెలుసుకుని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తీవ్ర రక్తస్రావమై కొన ఊపిరితో ఉన్న వెంకటేష్ ను చికిత్స నిమిత్తం విజయవాడ జీజీహెచ్ కు తరలించారు. కొద్దిసేపటి తరువాత అతను మృతి చెందాడు. ఈ కేసులో అనుమానితులుగా ఉన్న పొనమాల వేణు, చింతా వీరాంజనేయులు, కొప్పనాతి వీర్రాజు, పీతా రామకృష్ణ, సిహెచ్.వెంకటేశ్వరరావులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్ ను స్వాధీనం చేసుకున్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# న్యాయం "నార్త్"కు.... నాయకులు "ఈస్ట్"కు..!!

● నిండు ప్రాణాలు బలిగొన్న మూర్ఖ్మారు మట్టి లారీ ● నాశనంగాను.. మట్టి పోస్తే అంటూ శాపనార్థాలు ● న్యాయం కోసం రోడ్డు ఎక్కిన కుటుంబీకులు, బంధువులు ● మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు ● కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలంటూ డిమాండ్ ● ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమంటూ ఆరోపణలు





**పెద్దపల్లి/ అంతర్గాం: మార్చి 15 (వార్తాప్రభ ప్రతినిధి )**న్యాయం "నార్త్"కు.... నాయకులు "ఈస్ట్"కు.. అవును ముమ్మాటికి ఇదే అక్కడ అనుకుంటున్నారు. పూర్తి వివరాల్లోనికి వెళితే.... రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రంలో శనివారం ఉదయం మట్టి లోడు కోసం వెళుతున్న లారీ అత్యంత వేగంగా వెళుతూ టూవీలర్ వాహనంపై వస్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో స్పాట్ లోనే ఆ వ్యక్తి మరణించాడు. మృతుడు పెద్దంపేట గ్రామానికి చెందిన మేరుగు కుమార్ గౌడ్ (45) సెర్ప్ విభాగంలో సీసీగా విధిని నిర్వహిస్తున్నట్లు సమాచారం. స్థానికుల, కుటుంబ సభ్యుల సమాచారము ఏమంటే అతివేగమే ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. మృత కుటుంబానికి న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులకు, బంధువులకు అండగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కందుల సంధ్యారాణి (బిజెపి), కౌశిక హరి ( బీఆర్ఎస్ ), మహేష్ (కాంగ్రెస్), జూపాక శ్రీనివాస్ (ప్రజా సంఘాల నేత) ఎండలో సైతం ప్రమాద స్థలంలోని రోడ్డుపై బైఠాయించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఒక కోటి రూపాయల యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్ ( ఎక్స్ గ్రేషియా) అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమంటూ ఆరోపణలు అందరి నోటా వినిపించడం గమనార్హమైనది. పోలీసులు వచ్చి మధ్యవర్తిత్వం తీసుకున్నప్పటికి సంబంధిత కాంట్రాక్టర్ అందుబాటులోకి రాకపోవడంతో ఎటోళ్లటోళ్లు నాలుగు దిక్కుల వివిధ వాహనాలలో తరలిపోయారు. న్యాయం చేసే వరకు విశ్రమించేది లేదని మీడియా సాక్షిగా మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో తల పగిలి చనిపోయిన కుమార్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా న్యాయం జరుగుతుందో లేదో కాలమే సమాధానం చెబుతుంది అని మృతుని బంధువులు, కుటుంబ సభ్యులు రోదనతో తమ ఆవేశం వెళ్లగక్కడం అందర్నీ ఆలోచింపచేస్తున్నది.

# కాంగ్రెస్ ఓబీసీ ఛైర్మన్ గా కొరపాడు భరణి ఎన్నిక




**పుట్టపర్తి: మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో శనివారం ఏపీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ గా శౌంఠి నాగరాజు, సత్యసాయి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ గా పుట్టపర్తికి చెందిన కొర్రపాడు భరణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాన్ని అందజేశారు. విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య అతిథిగా నేషనల్ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ వీరితో ప్రయాణ స్వీకారం చేయించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ బిజెపి వైపు

**రచ్చ శ్రీనివాస్ భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**యాదాద్రి భువనగిరి మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవడంతో సంతోషం వ్యక్తపరుస్తూ గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు శుభాకాంక్షలు ఓటు వేసిన మేధావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ప్రజలకు పూర్తిగా అర్థమైందని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ను వద్దనుకుంటున్నారని, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత పూర్తిగా తేటతెల్లమైందని అన్నారు. ప్రజలు ఇటు కాంగ్రెస్ ను అటు బిఆర్ఎస్ ను వద్దనుకొని భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమని,రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎలక్షన్లలో, అవి స్థానిక సంస్థలైన కావచ్చు, పంచాయతీ, మున్సిపల్ జి హెచ్ ఎమ్ సి, ఇతర ఏ ఎలక్షన్ అయినా కూడా రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 8 మంది ఎంపీలతో, ఇప్పుడు గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చాలా పటిష్టంగా తయారవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తన సత్తా చూపుతోందని అన్నారు. ఈ విజయం పూర్తిగా కార్యకర్తల సమిష్టి విజయమని, గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త ఇలాగే పూర్తి విశ్వాసంతో పనిచేయాలని, ప్రపంచంలోనే కోట్లాదిమంది సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అంటూ ఇప్పటికే భారతీయ జనతా పార్టీ 30 నుంచి 40 శాతం ఓటింగ్ శాతాన్ని పెంచుకుందని, ఇకపై ఎవరు ఊహించిన విధంగా ఓటింగ్ శాతం పెరిగే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ వాళ్లు బిజెపి కాంగ్రెస్ ములాఖత్ అయిందని, మరొకవైపు కాంగ్రెస్ పార్టీ వాళ్లు బిజెపి బిఆర్ఎస్ మూలాఖత్ అయిందని చెప్పుకొని అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి భారతీయ జనతా పార్టీ విజయానికి పరోక్షంగా సహాయపడ్డాయని అన్నారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అంటే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, అటు బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో, ఇటు 15 నెలల కాంగ్రెస్ పరిపాలనలో నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడం తప్పితే ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని, జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ మోడీ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రగతి సాధ్యపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి ప్రధాని మోడీ సారథ్యం పై నమ్మకంతో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తున్నారని, ఈ ఎమ్మెల్సీ విజయమే అందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా భారతదేశాన్ని నిలబెట్టడానికి మోడీ పడుతున్న శ్రమకు ఫలితంగానే దేశ ప్రజలు ఆయనను మూడవసారి ప్రధానిగా ఎన్నుకున్నారని, అందుకే తెలంగాణ ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గుచూపి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం ఒకవైపు సామాన్య ప్రజానీకం, మరొకవైపు మేధావి వర్గం కూడా భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, ఆకర్షితులయ్యారు అనడానికి ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలే నిదర్శనమని అన్నారు.

# మనం చేసే తప్పులే మన మనుగడకు పెద్ద ముప్పు

**- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా సంకల్పించుకుందాం - స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞలో ప్రతి పదాన్ని సరైన విధంగా అర్థం చేసుకొని ముందుకు కదులుదాం - భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**

**ఇబ్రహీంపట్నం, మార్చి 15(వార్తా ప్రభ ప్రతినిధి):** మనిషి చేసే చిన్న తప్పు.. తన మనుగడకే పెద్ద ముప్పు అని.. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌ను వినియోగించకుండా మనం చేసే ఓ చిరు ప్రయత్నం భావి తరాలకు బంగారు భవిష్యత్తుకు నాంది అని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమం శనివారం ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. తొలుత చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీ, విక్రయాల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా మనం ఈరోజు చేసుకునే సంకల్పం భావితరాలకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మనం ఒకరికి చెడుచేస్తే మనకూ చెడు జరుగుతుందని నమ్ముతాం.. మరి విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తూ చేసే చెడు తప్పకుండా మనకు చెడు చేస్తుందన్నారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ అయిన కలెక్టర్ లక్ష్మీశ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం దుష్పరిణామాలను చాలా బాగా వివరించారని పేర్కొన్నారు. వీటి భావాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ మంచి ఆలోచనతో పర్యావరణ హిత సమాజం దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.



**మన ప్రవర్తనలో మార్పు రావాలి: కలెక్టర్** కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, పారిశ్రామిక యూనిట్లు, పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్‌యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా ప్రతిచోటా స్వచ్ఛతా పరిమళాలు వెల్లివిరియాలని.. స్వచ్ఛత ఔన్నత్యాన్ని చాటిచెప్పడంతో పాటు సింగిల్ యూజి ప్లాస్టిక్‌ను వినియోగించకుండా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు వంటివి నిర్వహించడం జరుగుతోందన్నారు. అందువల్ల క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వంటి వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఉదాహరణకు చికెన్ దుకాణానికి వెళ్లినప్పుడు పాలిథిన్ సంచుల్లో కాకుండా మనమే బాక్సు తీసుకెళ్లి చికెన్ తెచ్చుకునే క్రమశిక్షణ ఓ పెద్ద మార్పునకు దోహదం చేస్తుందన్నారు.

**ఉద్యమంగా ముందుకుతీసుకెళ్దాం: శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్



వస్తువులు వినియోగించకుండా, వినియోగించనీయకుండా ఓ ఉద్యమంగా ముందుకుతీసుకెళ్దామని.. మరో మంచి కార్యక్రమం జూపూడి నుంచి ప్రారంభం కావడం ఆనందంగా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గతంలో ప్లాస్టిక్ భూతం లేదని.. ఇప్పుడు అది మనల్ని చుట్టుముట్టేస్తోందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వినియోగంపై గట్టి నియంత్రణకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కృషిచేయనున్నట్లు తెలిపారు. మనం ఇప్పుడు మేలుకోకుంటే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో భాగంగా సీసీఎల్ఏ, కలెక్టర్, శాసనసభ్యులు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్లాప్ మిత్రాలను సత్కరించారు.

## ప్లాస్టిక్ రహిత నందిగామ కోసం కలిసి రండి





**నందిగామ,మార్చి 15 (వార్తాప్రభ) :** పట్టణం లోని చిరు వ్యాపారులు, కూరగాయలు అమ్మే వారు, హోటల్ యజమానులు, టీ స్టాల్ నిర్వహకులు అందరు కూడా సహకరించినప్పుడే ప్లాస్టిక్ రహిత నందిగామ సాధ్యమని చైర్మన్ కృష్ణ కుమారి తెలిపారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నందిగామ పురపాలకసంఘ కమీషనర్ ఈవీ రమణ బాబు ఆధ్వర్యములో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" లో బాగంగా వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 120 మైక్రాన్స్ గల ప్లాస్టిక్ కవర్లు మాత్రమే వాడాలని అంత కన్నా తక్కువ ప్లాస్టిక్ వాడకం జరుగకుండా పట్టణ పరిధిలోని హోటల్ యజమానులు,టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు, టీ స్టాల్స్ వ్యాపారులు సహకరించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. ఇందులో భాగంగా వ్యాపారస్తులతో ప్లాస్టిక్ నిషేదం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కూటమి నాయకులు ఎచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, కాకతీయ విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్ర సచివాలయ సిబ్బంది సిటీ మిషన్ మేనేజర్ ఎ.సత్యవతి కమ్యూనిటి ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్స్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టుబడిపాలెం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ



**జి.కొండూరు,మార్చి 15 (వార్తాప్రభ) :** మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ దొంతాల సత్యవతి ఆధ్వర్యం లో, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ. రామచంద్రరావు పర్యవేక్షణలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనార్థాలు గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పురవీధుల లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వ్యాపారస్తులు, విక్రేతలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దంటూ సూచించారు. క్లాత్ బ్యాగులను మాత్రమే వాడాలని, వినియోగదారు లు కూడా క్లాత్ బ్యాగులు వాడేలా ప్రోత్సహించా లని వ్యాపార స్తులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యురాలు, గ్రామ సచివాలయం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీకి పూర్వ వైభవం సమిష్టి కృషితో తీసుకువద్దాం



**విస్సన్నపేట,మార్చి 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు ఓలేటి దుర్గారావు కు ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు అభినందనలు తెలియజేసి తీపి మిఠాయిలు తినిపించారు. మండలంలో రాబోయే ఎన్నికలలో సమిష్టిగా కృషిచేసి విజయం సాధిద్దామని ఆమె అన్నారు. అజాతశత్రువుగా సుదీర్ఘకాల అనుభవం కలిగిన కాపు సామాజిక వర్గ అగ్రనేత ఓలేటి దుర్గారావు కు మండల అధ్యక్ష పదవి ఇవ్వటం సంతోషకరమన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

**- జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి**

● సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడరాదు




**కాకినాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** పరిసర పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి పేర్కొన్నారు. శనివారం జీజీహెచ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యానికి హానికరంగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసిన కాఫీలు,ఆహార పదార్థాలు తీసుకోరాదని ఆమె సూచించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినిలు సింగిల్ యూస్ ప్లాస్టిక్స్ సంచులు వాడవద్దని ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా ప్రదర్శించిన లఘు నాటిక అందర్నీ ఆకర్షించింది. అనంతరంర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛందంలో భాగంగా ఆయో విభాగాలను వైద్యుల సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ విఠల్ ,అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్ గ్రేడ్ 2 ఆర్ ఎం ఓ డాక్టర్ లావణ్య, నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశ దేవి ,గంగా భవాని, ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్య స్ఫూర్తి.. వినియోగదారుల హక్కులకు దిక్సూచి..

● హక్కులపై అవగాహన పెంపొందించేందుకు వినూత్న కార్యక్రమాలు ● ఒకరు వేసే ముందడుగు.. ఎందరో వినియోగదారులకు వెలుగురేఖ ● ప్రతిఒక్కరూ సుస్థిర జీవనశైలిని అలవరచుకోవాలి ● ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, మార్చి 15 (వార్తాప్రభ) :** చైతన్య స్ఫూర్తి వినియోగదారుల హక్కులకు దిక్సూచి అని.. వినియోగదారులు తమ హక్కులపై తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకొని, హక్కులను పరిరక్షించు కోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పౌర సరఫరాల శాఖ-దీపం 2 పథకం, ఆహార భద్రత ప్రమాణాలు, తూనికలు-కొలతల శాఖ లు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువు నాణ్యత, పరిమాణం, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు వినియోగదారు హక్కు అని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరం వినియోగదారులమేనని, నిత్యజీవితంలో రోజూ ఏదో ఒక వస్తువును కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్లో లభించే వివిధ రకాల వస్తువుల నాణ్యత, సరైన ప్రమాణాలతో రూపొందాయా అనే అంశంపై వినియోగదారులు దృష్టిసారించాలన్నారు. ప్రజలు ఏదయినా మోసానికి గురైతే పోనీలే అనే నిర్లిప్త ధోరణిని వీడి వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. మోసానికి వ్యతిరేకంగా మనం వేసే ఓ చిన్న అడుగు ఎందరికో వెలుగురేఖ అవుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది సుస్థిర జీవనశైలికి మార్పు ఇతివృత్తంతో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని.. మనకు వారసత్వంగా వచ్చి వనరులను ఎంత అవసరమో అంతవరకు మాత్రమే వినియోగించుకొని భావితరాలకు అందించాల్సిన అవసరముందని.. అప్పుడే సుస్థిరత సాధ్యమని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములవుతున్నాయని.. అధికారులు కూడా ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లవేళలా అప్రమత్తతతో ఉండి నిబద్ధతతో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలన్నారు. మారుతున్న అవసరాలు, మార్కెట్ ధోరణులు, సాంకేతికత అనుసంధాన ఈ-కామర్స్, ఆన్‌లైన్ లావాదేవీలకు అనుగుణంగా వినియోగదారుల రక్షణ చట్టాలు అమలవుతున్నాయని జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులు శశికళ వివరించారు. చట్టంపై అవగాహన పెంపొందించుకొని వినియోగదారులు తమ హక్కులను పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. యూఎన్‌వో మార్గదర్శకాలు తదనంతరం చట్టాల రూపకల్పన, 1986 నాటి చట్టం, 2019 చట్టంలోని ముఖ్యాంశాలు తదితరాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎస్‌వో ఎ.పాపారావు, లీగల్ మెట్రాలజీ అధికారి ఎ.కృష్ణచైతన్య, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

**రామచంద్రపురం,మార్చి 15 (వార్తాప్రభ) :** మతసామరస్యానికి, సమాజంలో సమాన భావం, శాంతి కోసం ఇఫ్తార్ విందులు దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురంలోని నవ జవాన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన ప్రార్థనలో రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ అల్లాను ప్రార్థించారు. ముస్లింలకు రంజాన్ పర్వదినాలు ఎంతో ప్రాముఖ్యమైనవని, ఉపవాస దీక్ష అనేది కేవలం అల్లా అనుగ్రహం కోసమే కాదని, సమాజంలో సోదర భావం, ఐకమత్యం, దయా గుణం, ప్రేమ పెంపొందించేందుకు దోహదపడతాయని మంత్రి సుభాష్ అన్నారు. లోకశాంతి కోసం ముస్లిం సోదరులంతా అల్లాను ప్రార్థనలు చేయాలని కోరారు. మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తగు ప్రాధాన్యత నిస్తోందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజలంతా కులమతాలకు, వర్గాలకు అతీతంగా కలిసి మెలిసి



ఐక్యమత్యంతో మెలగాలని, తద్వారా మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ను, కూటమి నాయకులు వాసంశెట్టి సత్యంను ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దోమల నిలయంగా మారిపోతున్న కాకినాడ

● నగర పాలక సంస్థ అధికారులు సాయింత్రం వేళల్లో పేటల్లో పర్యటించాలి ● సిపిఎం డిమాండు



**కాకినాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** కాకినాడ నగరం దోమల నిలయంగా మారిపోతుందని అనేక ప్రాంతాల ప్రజలు సిపిఎం దృష్టికి తీసుకువస్తున్నారు. ప్రజా చైతన్య యాత్ర పేరుతో ఈ నెల 11వ తేదీ నుంచి కాకినాడ నగరంలో సిపిఎం బృందం పర్యటిస్తున్న విషయం తెలిసింది. దానిలో భాగంగా శనివారం సాయంత్రం జగన్నాధపురం ముత్తా నగర్ ప్రాంతంలో పర్యటించగా దోమలతో విపరీతంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దోమల నివారణకు ఖర్చు పెరిగిపోతుందన్నారు. గతంలో మున్సిపాలిటీ వారు దోమల నివారణ మందు పిచికారీ చేసేవారని, ఇటీవల చేయడం లేదని స్థానికులు సిపిఎం దృష్టికి తీసుకు వచ్చారు. అదేవిధంగా పెన్షన్లు, గృహ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం వారి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ నగర పాలక సంస్థ అధికారులు ఉదయం పూట మెయిన్ రోడ్డులలో పర్యటించే కన్నా సాయంత్రం పూట పేటల్లో పర్యటించాలని కోరుతున్నామన్నారు. చెత్త సేకరణతో పాటు డ్రైనేజీలు పూడికలు తీయించడానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో కొన్ని సమయాల్లో మంచినీరు కలుషితంగా సరఫరా అవుతుందని, మంచినీటి సరఫరాలో కలుషితం అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబుతో పాటు మలక వెంకట రమణ,మేడిశెట్టి వెంకట రమణ,టి.రాణి తదితరులు పాల్గొన్నారు.

# మునిపెడ పంచాయతీలో 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పనిచేశాను

● నా గ్రామంలో అభివృద్ధి పనులకు నాకు సమాచారం లేదు

మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ

**కృత్తివెన్నుమార్చి 15 (వార్తాప్రభ) :** మునిపెడ పంచాయతీలో 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేశానని నా గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు నాకు సమాచారం లేదని మునిపెడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ శనివారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు పిన్నింటి పమిడేశ్వరరావు సొంత గ్రామమైన మునిపెడలో కాంగ్రెస్ పార్టీ హవాలో కూడా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో రకాల ఇబ్బందులు పడి పార్టీ జెండా మోసిన నాకు జరిగిన అవమానం జరిగిందన్నారు. మునిపెడ గ్రామంలో మైక్రో ఫిల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీనియర్ నాయకుడైన దాసరికి పిలుపు లేదు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కలుపుకొని 2024 ఎన్నికలలో ఎంపీకి ఎమ్మెల్యే కి గెలుపుకి కృషి చేసిన కారణంగా నాకు తగిన శాస్తి జరిగిందని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ దగ్గర దాసరి తన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి ఆర్థికంగా కృషి చేసిన నాకు పిలుపు లేదు, కనీసం జనసేన పార్టీ నాయకులకు కూడా పిలుపు లేకపోవడం ఏంటని దాసరి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చింది పార్టీ కార్యకర్తలతో మాకు పని ఏంటి అనే ఆలోచనలో నాయకులు ఉన్నారన్నారు. పార్టీ కోసం పని చేసిన నాయకులకు ఇలాంటి అవమానాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని పేర్కొన్నారు.



నాయకులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం వాడుకుంటున్నారే తప్ప మా ఆవేదన ఎవరు అర్థం చేసుకోలేరని, ఇక ప్రతిపక్ష నేతలు బహిరంగంగానే వీళ్లకు పార్టీ నుంచి సమాచారం లేదని బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈ విషయమై బాలశౌరి,కాగిత, బూరగడ్డ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటివి జరగవని హామీ ఇచ్చారు. మైక్రో ఫిల్టర్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరారు. వస్తానని చెప్పి నాయకులు ఎవరింటికి వారు వెళ్ళిపోయారు.

## కృత్తివెన్ను మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే.... బూరగడ్డ







**కృత్తివెన్ను,మార్చి 15 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం లో శనివారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ బాలసౌరి, పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, టిడిపి ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్. మునిపెడ గ్రామంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి చెరువు ఆదికరణలో భాగంగా 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్ లను వారు ప్రారంభించారు. నీలిపూడి గ్రామంలో 15 లక్షల రూపాయలతో రక్షిత మంచినీటి పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన మైక్రో ఫిల్టర్ లను,ఎంపీ బాలసౌరి, శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, టిడిపి ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. అలాగే నీలిపూడి గ్రామంలో 25 లక్షల వ్యయంతో వేసిన సీసీ రోడ్లను, ఎండపల్లి పంచాయతీ శివారు గాంధీ నగరంలో 70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వంతెనను వారు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా ఈ ప్రాజెక్టులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండలానికి సంబంధించిన కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కృత్తివెన్ను ,మార్చి 15 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు జరగనున్నాయి కృత్తివెన్ను మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 439 మంది విద్యార్థులు హాజరయ్యే విద్యార్థులు ఉండగా 383 మంది విద్యార్థులు కృత్తివెన్ను మండలంలోని సంఘమూడి లక్ష్మీపురం పోడు గ్రామాల్లో గల జడ్పీ హై స్కూల్స్ లో పరీక్షలకు హాజరవుతూ ఉండగా మిగిలిన 56 మంది విద్యార్థులు బంటుమిల్లి మండలంలోని పరీక్ష కేంద్రాల్లో హాజరవుతున్నారు అని విద్యాధికారులు తెలిపారు కృత్తివెన్ను మండలంలో పరీక్షలకు హాజరయ్యే 383 విద్యార్థులలో 189 మంది బాలురు 194 మంది బాలికలు పరీక్షలు వ్రాయబోతున్నారని విద్యాధికారులు తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంఘమూడి చీఫ్ సూపరింటెండెంట్ గా జె వీరాంజనేయులు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా వి ప్రభు కుమార్ లక్ష్మీపురం జడ్పీ హైస్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ పి ఎన్ వి సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా డి రాజ్యలక్ష్మి పోడు జడ్పీ హైస్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ గా ఎల్ పద్మజారాణి మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా జెటికె ప్రసాద్ నియమితులయ్యారని విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు

## వైభవం గా రథోత్సవం (గ్రామోత్సవ)





**పెనుగంచిప్రోలు, మార్చి 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో కొలువై వున్న శ్రీ గోపయ్యస్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వరి చిన్న తిరునాళ్ళ మహోత్సవాల ల్లో భాగంగా రెండోవ రోజు శనివారం సాయంత్రం 6-56 నిముషాలకు గ్రా మోత్స వం భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించిన్నారు. ముందుగా గ్రామ ఆచారం ప్రకారం కుమ్మరి కులస్తులు తో ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయి న గోపి, ఆలయ పురోహితులు శివరాం బోట్ల, ఆంజనేయ శర్మ వేదంపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి న్నారు. గ్రామ ములో వీధి వీధి కీ అమ్మ వారు స్వామి వార్లను ఊరేగింపునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వానాధికారి, డిప్యూటీ కమిషనర్, కిశోర్ కుమా ర్, చైర్మన్ జంగా ల. శ్రీనివాసరరావు, ఈ ఈ రమా,ఆలయ ఏ ఈ ఓ లు ఉమా పతి, తిరుమలేశ్వర రావు, సూపర్ డెంట్ శ్రీనివాస్,ఏ ఇ. లు రాజు, అరవింద్, ఇన్స్పెక్టర్ బత్తుల. కృష్ణ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కేకు తినిపించిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,మార్చి 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాసరావు జన్మదిన ఉత్సవ మహోత్సవ వేడుకలలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అడపా శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేసి పుట్టినరోజు కేకు కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే అడపాకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188